


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 143 | గురువారం 29 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 143 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 THURSDAY January 2026 PAGES : 8 Rs :2-00




# మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

### విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం: పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

ముంబై,: మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది.

## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

### రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు: రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం

### క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు

### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం,÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూవిపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.

## మేడారం జాతరలో జనసందడి



### గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం: భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

ములుగు: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుం టున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గ్దదెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు.మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్టించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి



న్యూఢిల్లీ: ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక - 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

## వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం



అమరావతి,: వెలిగొండ పనులు పూర్తి కాకుండానే అప్పట్లో జగన్ ప్రారంభించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలీసుల పహారా మధ్య జాతికి అంకితం చేశారన్నారు. నిర్వాసితులను అడ్డుకుని మరీ వెలిగొండను జగన్ ప్రారంభించారని తెలిపారు. అప్పటి పరిస్థితులు చూసిన ఎవరికైనా వెలిగొండ పూర్తి కాలేదని అర్థమైందన్నారు. ఈ ఏడాదిలోగా వెలిగొండ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైకాపా నేతలు కామెంట్లు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగులో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో మంత్రి వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో నిమ్మల వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. క్రెడిబిలిటీ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు మంత్రి నిమ్మల. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీలలో ప్రతిభ

-- స్పెషల్ ఇన్నోవేటివ్ అవార్డు గెలిచిన ఉపాధ్యాయిని

-- పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సత్కారం




రాయల్ జర్నలిజం (వేటపాలెం) జనవరి 28: బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తి ధర్మంతో పాటు విద్యార్థులలో సామాజిక బాధ్యత కలిగించే విధంగా, విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్న స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని బత్తుల నీలిమ స్పెషల్ ఇన్నోవేటివ్ అవార్డు అందుకోవడం గ్రామానికి గర్వకారణం అని పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీలలో స్పెషల్ ఇన్నోవేటివ్ అవార్డు గ్రహీత నీలిమను వేటపాలెం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దాయనంద సేవాశ్రమంలో ఘనంగా సత్కరించారు. రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్ విభాగంలో స్పెషల్ ఇన్నోవేటివ్ అవార్డు సాధించి హైదరాబాద్ వేదికగా తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ద్వారా ఆమె మన గ్రామానికి జాతీయస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని ఆయన ప్రశంసించారు. వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఫిజిక్స్ టీచర్ గా పనిచేస్తున్న బత్తుల నీలిమ 'ప్రకృతి వనరులతో సుస్థిర భవిష్యత్తు' అనే వినూత్నమైన ప్రాజెక్టును తయారు చేసి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ప్రథమ స్థానం సాధించి సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపిక కావడమే కాకుండా, ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు హైదరాబాదులో నిర్వహించబడిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఆరు రాష్ట్రాల నుండి వందలాది ప్రాజెక్టులతో ప్రదర్శించబడిన పోటీలలో, 'నడకతో విద్యుత్తు తయారు చేయడం' అనే నూతన కాన్సెప్ట్ తో ప్రదర్శించబడిన ఆమె ప్రాజెక్ట్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. వెనుకబడిన ప్రాంతమైన మన వేటపాలెం గ్రామంలోని పేద విద్యార్థులకు విద్యలో సాంకేతికతను జోడిస్తూ, వారి చేత అనేక నూతన ప్రాజెక్టులు తయారు చేయించి, పునరుత్పాదకత వనరులను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయురాలైన బత్తుల నీలిమ కృషి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బట్ట మోహన్రావు, సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, శరత్ బాబు, శేఖర్ బాబు, ప్రత్తి అనంత లక్ష్మీ, సత్యవాణి, ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాల్, సరళ, గురు మణి, జె. దేవబిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలే లక్ష్యం... నైపుణ్యాలే మార్గం




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 28 : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్?సీ) ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి మరియు నైపుణ్య అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీబీఆర్?సీ ఏరియా కోఆర్డినేటర్ యన్. శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్ ఈ. హారిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మారుతున్న సమాజానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుని, ఉద్యోగాలకు తగిన విధంగా తమను తాము తీర్చిదిద్దుకున్న వారికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ స్థాయిల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ఎం. బుల్లయ్య మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో స్కిల్ హబ్?లను ఏర్పాటు చేసి, వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. యువత నైపుణ్యం పోర్టల్?లో తమ వివరాలు నమోదు చేసుకుని ఉద్యోగ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు. చదువుకు, నేర్చుకోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తూ తమ అలవాట్లలో మార్పులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన రాజీవ్ గాంధీ కాలనీ సెకండ్ సచివాలయం అడ్మిన్ ఎం. సామ్యూల్ రాజును డీబీఆర్?సీ సిబ్బంది, అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్?సీ ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్?తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28: బాపట్ల స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శ్రీ శ్రీనివాస సేవా సమితి త్యాగరాయ నగర్ ఆధ్వర్యంలో బుధవారం సుప్రభాత సేవ హోమం ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వెంకటేశ్వర స్వామికి నిత్య కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. 31 వ తారీకు సాయంత్రం 7 గంటలకు శాంతి హోమం, ఫిబ్రవరి ఒకటో తేదీన శ్రీదేవి భూదేవి సమేత స్వామివారికి గరుడోత్సవం జరుగుతుందని శ్రీ శ్రీనివాస సేవా సమితి కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.




# ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28 : ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం లబ్ధిదారులకు ఈనెల 31వ తేదీన నగదు పంపిణీకి అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అమలు తీరుపై జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి అవసరమైన నగదును ఈనెల 30వ తేదీన బ్యాంకుల నుంచి డ్రా చేయాలని ఎండిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజే నగదు పంపిణీ చేపట్టాలన్నారు. ఉదయం 6:30 గంటలకు పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కావాలని సూచించారు. లబ్ధిదారులు అందుబాటులో లేని పక్షంలోనే మిగిలిన పోయిన వారికి ఫిబ్రవరి రెండో తేదీన నగదు పంపిణీ చేయాలన్నారు. ప్రతి మండలంలో నూరు శాతం పింఛన్ పంపిణీ జరగాలని ఆదేశించారు. వేటపాలెం మండలంలో పింఛన్ పంపిణీ ప్రారంభించడంలో 67 మంది సిబ్బంది జాప్యం చేస్తుంటే పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశారు. పర్యవేక్షణ లోపం కింద సదరు ఎంపీడీవో కి, వేటపాలెం మండలం ఎంపీడీవోకి షోకాస్ నోటీసులు జారీ చేయాలన్నారు. అలాగే నిజాంపట్నం మండలంలో స్వరూప రాణి కేవలం 56 శాతం పింఛన్ పంపిణీ చేయడంపై ఆరా తీశారు. నూరు శాతం పంపిణీ చేయాల్సి ఉండగా, 56 శాతం మించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పింఛన్ నగదు పంపిణీలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం సేకరిస్తున్న నేపథ్యంలో నిబద్ధతతో విధులు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఆరోపణలు వస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి బి సింగయ్య, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యలంక పర్యాటక రంగం అభివృద్ధికి విస్తృతమైన చర్యలు: కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28: పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా సూర్యలంక నుంచి హైదరాబాద్ వరకు కారవాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్వదేశీ దర్శన్ లో భాగంగా పర్యాటక రంగం అభివృద్ధిపై అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కల్పించేలా కారవాన్ (ప్రయాణించే అన్ని సౌకర్యాలు ఉండే ఇంటిలాంటి వాహనం) లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ చెప్పారు. రాష్ట్రంలోనే ప్రథమంగా నాలుగు ప్రాంతాలలో ఇలాంటి వాహనాలను ఏర్పాటు చేయగా, ఒక వాహనం బాపట్ల జిల్లా సూర్యలంక పర్యాటక ప్రాంతానికి కేటాయించడం సంతోషదాయకం అన్నారు. ఈ వాహనం సూర్యలంక నుంచి హైదరాబాదుకు వెళ్తుందన్నారు. రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యాటకులకు కారవాన్ ద్వారా విశేష సేవలు అందించడానికి చర్యలు తీసుకుందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి విస్తృతమైన చర్యలు తీసుకుందన్నారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఏపీటీడీసీ పోర్టల్ ద్వారా వాహనాలను బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కారవాన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఈ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఇంటి వాతావరణంలాగానే ప్రత్యేకంగా రూపొందించిన వాహనం ద్వారా పర్యటించవచ్చన్నారు. ఆహారం కొరకు పర్యాటకుల కోరిక మేరకు మార్గమధ్యంలో ఎక్కడైనా హోటల్ ల వద్ద వాహనం నిలిపే అవకాశం ఉంటుంది. పర్యాటక శాఖకు చెందిన హోటళ్లలోనూ, పర్యాటకుల భద్రత నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాల ఆవరణం, పోలీస్ స్టేషన్ సమీపంలోనే వాహనాన్ని పార్కింగ్ చేస్తారన్నారు. పగలంతా వివిధ ప్రాంతాలను సందర్శించిన పర్యాటకులు రాత్రి వేళల్లో ఆ వాహనంలోనే సేద తీరేందుకు సౌలభ్యం ఉందన్నారు. కూర్చునే సీట్లే పడకగా మార్చుకుని ఆధునికీకరణ వసతులు ఉంటాయని, అందులోనే నిద్రపోయేలా వసతులు ఉంటాయన్నారు. కారవాన్ వాహనంలోనే టీవీ ఫ్రిజ్, వాష్ రూమ్ వంటి వసతులు ఉంటాయన్నారు. రెండు రోజుల ప్రయాణానికి 12 సీట్లకు గాను రూ. 85వేలు ఖర్చు అవుతుందని ఆయన వివరించారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. పర్యాటకుల కొరకు హౌస్ బోట్ లు త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యాటకల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పేరలి కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేసే దృశ్యాలతో బోటు ప్రయాణం సాగించడానికి త్వర త్వరగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి అలిఅస్గర్, ఆర్డీవో పి గ్లోరియా, ప్రాజెక్ట్ మేనేజర్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ సేవలను మరింత విస్తరిస్తాం

రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28:రోటరీ సేవలను విస్తరించి సమాజ హితం కోసం పాటుపడతానని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలోని వాహన పార్కింగ్ స్థలం నందు వేజండ్ల శ్రీనివాసరావు సహకారంతో బుధవారం బల్లలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సేవ సంస్థ సేవ చేయటంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. దానిలో భాగంగానే కలెక్టరేట్ కార్యాలయం నందు వాహన చోదకులు, అధికారులు, డ్రైవర్లు కూర్చోవడానికి బల్లలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. డ్రైవర్ అయినటువంటి పవన్ సాయి కూర్చోవడానికి ఇబ్బందికరంగా ఉంది బల్లలు కావాలి అని రోటరీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రోటరీ సేవలను మరింత విస్తరింప చేసి పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ రోటరీ సభ్యులు ఇ హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి, డాక్టర్ వీర రాఘవయ్య, ఎస్ రమేష్ బాబు, జెవి కృష్ణారావు, జిట్టా శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, టి మల్లికార్జునరావు, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల సేవా సేతు ద్వారా జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు: జిల్లా కలెక్టరేట్ డాక్టర్ వి వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28: "బాపట్ల సేవా సేతు" ద్వారా జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా కొరకు రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్ అమలు తీరుపై సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ స్పష్టం చేశారు. Bapatla. EL91.com అనే వెబ్ సైట్ ను ఆవిష్కరించామన్నారు. ప్రజలందరికీ ఈ వెబ్ సైట్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించి వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. మీ విలువైన విరాళాలిచ్చే దాతలకు వేదికగా ఈ వెబ్ సైట్ నిలుస్తుందన్నారు. వెబ్ సైట్ రూపొందించడంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్ విశేషంగా కృషి చేశారన్నారు. బాపట్ల జిల్లాకు ప్రత్యేకంగా లోగో రూపొందించాలన్నారు. ప్రజలకు నిరంతరం ఈ వెబ్ సైట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రాథమికంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, బాలసదన్, బదిరుల పాఠశాల విద్యార్థులకు అవసరాలను గుర్తించి నిక్షిప్తం చేయాలన్నారు. ఆ వసతి గృహం చిరునామా, వసతి గృహ సంక్షేమ అధికారి ఫోన్ నెంబర్ వంటి పూర్తి వివరాలు అందులో పొందుపరచాలన్నారు. పూర్వ విద్యార్థుల ఫోన్ నెంబర్లను సేకరించి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. విరాళాలిచ్చే దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తే వారు అందించిన సహాయ సహకారాలను ఇతరులను ప్రోత్సహించేలా వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కే సత్యనారాయణ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, బీసీ సంక్షేమ అధికారిని శివలీల, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియమును పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 28 : యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి బాపట్ల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడా వసతుల మెరుగుదల కోసం సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఉన్న క్రీడా వసతులు, మౌలిక సదుపాయాల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల అమలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి అనుభవాలు, అవసరాలు, ఎదురవుతున్న సమస్యలను క్రీడాకారులను కలెక్టర్ అడిగి తెలుసుకు



న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాసరావు, కోచ్?లు,క్రీడాకారులు, స్టేడియం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రసవం తర్వాత సౌమ్య మృతి... వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 28 : ప్రైవేట్ వైద్యుల వైద్య నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు బాపట్ల జిల్లా డీఎంహెచ్?ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాయి. చీరాల శంకర్ లాప్రోస్కోపీ అండ్ ఇన్ ఫెసిలిటీస్ హాస్పిటల్?లో డెలివరీ నిమిత్తం పండిలనేని సౌమ్య అనే మహిళను ఆస్పత్రిలో చేర్పించారు. మరుసటి రోజు ఉదయం 6 గంటలకు డాక్టర్ రామకృష్ణ హనుమాన్ సిజేరియన్ చేసి ఆడ శిశువును ప్రసవింపజేశారు. అనంతరం పసిపాపను రూమ్?లో ఉంచి, తల్లిని ఐసీయూలో రాత్రి 8.30 గంటల వరకు చికిత్స అందించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో సౌమ్య పరిస్థితి విషమించిందని పేర్కొంటూ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ మరో నాలుగు గంటల పాటు చికిత్స అందించిన అనంతరం గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో అంబులెన్స్ ఆలస్యం కావడంతో సౌమ్య ఆరోగ్యం మరింత క్షీణించి మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. సౌమ్యకు గతంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని, పూర్తిగా వైద్యుల నిర్లక్ష్యమే ఆమె మృతికి కారణమని ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు. సకాలంలో మెరుగైన వైద్యం అందించి ఉంటే సౌమ్య ప్రాణాలు దక్కేవని వారు అన్నారు. ఈ ధర్నాలో బాపట్ల జిల్లా సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు యం. వసంతరావు, సి.హెచ్. ముసుందర్, ఎన్. బాబురావు, మహిళా సంఘం కార్యదర్శి సుభాషిణి, హైకోర్టు




న్యాయవాది రజని తదితరులు పాల్గొని మాట్లాడారు. సౌమ్య మృతికి కారణమైన డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ గోరంట్ల రాజేష్?లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులు రద్దు చేయాలని, తక్షణమే ఎంక్వయిరీ నివేదిక ఇవ్వాలని, తల్లి లేని పసిపాపకు ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్?ఓ స్పందిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

# న్యూ ట్రెండ్ టీచర్‌గా యాతం సౌజన్య



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 28 : బాపట్ల మండల విద్యా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో మరింతగా ఇనుమడింప చేసిన వెదుళ్ళపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య అభినందనీయురాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్. నిరంజన్ పేర్కొన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో రూపొందించిన "మనబడి" మాసపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ద్వారా "మనబడి" మాసపత్రికలో 'ఎడ్యుటైన్మెంట్' అనే శీర్షిక కింద "న్యూ ట్రెండ్ సెట్ చేసిన టీచర్స్" పేరుతో వినూత్న బోధనా విధానాలు అమలు చేస్తున్న ఉపాధ్యాయులను ప్రతి నెల గుర్తించి ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ శీర్షికలో భాగంగా బాపట్ల మండలం వృక్షనగర్ వెదుళ్ళపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న యాతం సౌజన్య ఫోటోతో సహా ప్రచురితమవడం గర్వకారణమని తెలిపారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తూ, విద్యార్థులకు సులువైన వినూత్న బోధనను అందిస్తూ, వారిలో విద్య పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గ్యారంటీడ్ ఎఫ్?ఎల్?ఎన్ ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్?ఎల్?ఎన్ శిక్షణ తరగతుల్లో స్టేట్ కీ రిసోర్స్ పర్సన్?గా ఉపాధ్యాయులకు శిక్షణ అందించినట్లు తెలిపారు. అలాగే 2025 డీఎస్సీ నూతన ఉపాధ్యాయుల ఇండక్షన్ ట్రైనింగ్?లో స్టేట్ అబ్జర్వర్?గా బాధ్యతలు నిర్వహించారని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఆర్పీలు నాగరాజు, హరిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 28: గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ ఎంతో చేయూతగా ఉండే పాడి పశువుల విషయంలో సీజన్ కి అనుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గణపవరం పశు వైద్యాధికారి డాక్టర్ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని నర్రవారిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ నక్కల శేషాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం పాడిపంటలను ప్రోత్సహించడానికి ప్రవేశపెడుతున్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మొత్తం 55 పశువులకు 70 మేకలకు వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ కుక్కర్ వితరణ



రాయల్ జర్నలిజం (పొన్నూరు) జనవరి 28:
మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ-బజార్ యాజమాని జాలాది శ్రీనివాసరావు కుమారుడు సాకేత్ రామ్ పుట్టినరోజు సందర్భంగా పొన్నూరులోని అమ్మ సేవా నిలయానికి బుధవారం 5కేజీల రైస్ కుక్కర్ వితరన చేశారు. అనంతరం వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్, ట్రెజరర్ చిలకపాటి సింహాద్రి, దేవరకొండ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# లాలా లజపతిరాయ్‌కు నివాళులు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 28:
స్వాతంత్ర సమరయోధులు, పంజాబ్ కేసరి లాలా లజపతి రాయ్ 161 వ జయంతి సందర్భంగా ఒంగోలులోని ప్రకాశం జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు బుధవారం అయన చిత్ర పటానికి పూలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికీ చేసిన సేవలు స్మరించుకున్నారు. ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది జి. శాంసన్, బి. శేఖర్, టీ. గోవిందమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి:ఎస్టీయు

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 28:రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను ఎస్టీయు కర్లపాలెం మండల ఆర్థిక కార్యదర్శి బుర్ల సుబ్బారావు ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంవి రాజుపాలెం నందు విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఎస్టియు కర్లపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. కర్లపాలెం మండల విద్యాశాఖాదికారి డాక్టర్ ఎన్.విజయశ్రీ మెటీరియల్ ను ఆవిష్కరించి విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10వ తరగతి స్టడీ మెటీరియల్ బాగా చదివి మంచి మార్కులు సాధించి జిల్లాలో ప్రధమ స్థాయిలో ఉండాలని విద్యార్థులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ఎస్ టి యు వారు ఉపాధ్యాయుల సంక్షేమమే కాదు విద్యార్థుల భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని వారికి




చక్కని మెటీరియల్ ను అందజేసినందులకు సంఘ నాయకులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శిలు వై గుడే రంకయ్య, ఓ. శ్రీనివాసరావు,ఆర్ అప్పారావు, గిరిజ కుమారి, సుభాషిణి, రాఘవేంద్ర, శ్రీనివాసరావు, మాధవరెడ్డి, హారిక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలి : ఎమ్మెల్యే ఆనందబాబు



రాయల్ జర్నలిజం (కొల్లూరు), జనవరి 28:
నూతనంగా ఎంపికైన ఆలయ పాలక కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. బుధవారం కొల్లూరులోని గంగా పార్వతీ సమేత అనంత భోగేశ్వర స్వామి ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గా దొడ్డపనేని రమేష్, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన అనంత భోగేశ్వర స్వామి ఆలయం విశిష్టత కాపాడే విధంగా పలకవర్గం పనిచేయాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ షాపులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు మైనేని మురళి కృష్ణ, జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, ఆలయ ఈవో ఐ సాంబశివరావు, ఎంపీడీవో, తాసిల్దార్,టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# శ్రీశైల మల్లన్న తలపాగాకి ఏర్పాట్లు



రాయల్ జర్నలిజం (వేటపాలెం) జనవరి 28: బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం పిలుపు మేరకు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైల మల్లన్న ఆలయ శిఖరానికి లింగోద్భవ సమయంలో వివస్రులై నవనందుల్ని కలుపుతూ ఆలయ శిఖరానికి కట్టే తలపాగా వస్త్రాన్ని మండలంలోని దేశాయిపేట నందలి బూసం శ్రీనివాసరావు గృహంలో మాలాధారణ ధరించిన శివస్వాములు చేతి మగ్గం మీద తయారు చేయుటకు బుధవారం ఏర్పాట్లు జరిగాయి. దీనికి సంబంధించిన తెల్లటి నూలు పాగల్లు, అల్లు ఏర్పాటు పందిళ్ళపల్లి గ్రామంలో బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు, శివ భక్తులు సమక్షంలో చేయడం జరిగింది. కార్యక్రమలో జిల్లా దేవాంగ సంఘం ప్రతినిధులు, శివస్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన



రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 28: కర్లపాలెంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు విద్యార్థులకు బాపట్ల ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్లపాలెం ఎస్సై రవీంద్ర హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ చిన్న వయసులోనే మాదిగ ద్రవ్యాల పై అవగాహన కలిగి వాటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కన్జాయ వంటి పదార్థాలు తీసుకుంటే అవి నీ జీవితాల పై తీవ్ర ప్రభావం చూపుతాయి అన్నారు. ఆ తర్వాత మీ మీ జీవితం నాశనం అవ్వడంతోపాటు, కుటుంబంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వలన విద్యార్థి దశలోనే మత్తుకు బానిసై మీరు చేరుకోవాల్సిన లక్ష్యాలను చేజారిపోతారన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ గాని గంజాయి వంటి మత్తు పదార్థాలలో సేవిస్తే 1972 కు కాల్ చేయాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఈగల్ టీం సురేష్, పాఠశాల డైరెక్టర్ పి వెంకట సురేష్, ప్రధానోపాధ్యాయుల లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ పై వచ్చిన ఆరోపణలు నిగ్గు తేల్చాలి



రాయల్ జర్నలిజం (చుండూరు), జనవరి 28: రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ పై వచ్చిన ఆరోపణలను నిజ నిజాలు తేల్చాలని హోం మంత్రి అనిత ను కోరుతామని బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బాధితురాలు ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను ప్రభుత్వం ఆమెను కూడా అదుపులోకి తీసుకుని విచారించి, నిజనిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మేము ఆడవాళ్ళం కాబట్టి ఏది మాట్లాడినా అది జనం నమ్ముతారని అనుకోకూడదు. ఐదుసార్లు అబార్షన్ జరిగిందని మీడియా ముందు మాట్లాడటం, మీడియా వాళ్ళడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోవడం బట్టి చూస్తుంటే ఆమె వెనుక ఎవరో ఉండి ఈ నాటకం ఆడిస్తున్నారని శ్రీనివాసరావు ఆరోపించారు.దీని వెనుక కచ్చితంగా వైసీపీ హస్తం ఉందని బాధితురాలు ఎమ్మెల్యేను బెదిరించి రూ 25 కోట్లు కావాలని అడిగారని నియోజకవర్గంలోని వారందరూ చర్చించుకుంటున్నారు. ఒకవేళ ఎమ్మెల్యే తప్పు చేస్తే అధ్యక్షులు వారు చర్యలు తీసుకుంటారని జనసేన పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని ఇక్కుర్తి గుర్తు చేశారు.హోం మంత్రి అనిత జనసేన పార్టీ వేసిన విధంగా కమిటీ వేసి నిజ నిజాలను ప్రజలందరికీ తెలియజేయవలసిన అవసరం ఉంటుందని ఆయన కోరారు.

# ఈ క్రాప్ లో రైతుల పంటలను వెంటనే నమోదు చేయించుకోవాలి




రాయల్ జర్నలిజం (యద్దనపూడి), జనవరి 28: మండలంలోని రైతులందరూ రబీలో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి పి కుమారి అన్నారు. బుధవారం మండలంలోని చిమటవారిపాలెం, వింజనం పాడు లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఈ పంట నమోదు చేయించు కోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని, అలాగే పీఎం కిసాన్ పథకానికి అర్హులు అవుతారని తెలిపారు. గుర్తింపు సంఖ్య లేని రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా గుర్తింపు సంఖ్య ను పొందవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో గుర్తింపు సంఖ్య ఉంటేనే పీఎంకిసాన్ పెట్టుబడి సహాయానికి అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గండు వీర శంకరరావు, గండు గోపి కృష్ణ, వి ఏ ఏ జిలాన్ , రైతులు పాల్గొన్నారు.

# అమెరికాలో మరో తెలంగాణ వ్యక్తి మృతి..



హైదరాబాద్: అమెరికాలో తెలంగాణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హర్షవర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మరణించారు. ఫ్లోరిడాలో నివసిస్తున్న ఆయన.. వర్క్ ఫ్రం హోం చేస్తుండగా అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో అతడి స్వగ్రామం వనపర్తి జిల్లా బొల్లారంలో విషాదం అలుముకుంది. మరోవైపు మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.అమెరికాలో తెలంగాణకు చెందిన ఓ సాఫ్ట్?వేర్ ఇంజనీర్ అకాల మరణం చెందారు. వనపర్తి జిల్లాకు చెందిన హర్షవర్ధన్?రెడ్డి గుండెపోటుతో మరణించడంతో ఆయన స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన హర్షవర్ధన్?రెడ్డి గత పదేళ్లుగా అమెరికాలో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఆయన ఫ్లోరిడాలో నివాసముంటూ ఓ ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్?వేర్? ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి తన నివాసంలో వర్క్? ఫ్రం హోం చేస్తుండగా ఆయనకు అకస్మాత్తుగా తీవ్రమైన గుండెపోటు వచ్చింది. ఆస్పత్రికి తరలించే లోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు.హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి సుదర్శన్?రెడ్డి ప్రస్తుతం బొల్లారం గ్రామ సర్పంచ్?గా సేవలందిస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి ఉన్నత స్థితిలో ఉన్న కుమారుడు ఇలా అకస్మాత్తుగా మరణించాడనే వార్త వినగానే తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. హర్షవర్ధన్?రెడ్డికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. పదేళ్లుగా అమెరికాలోనే ఉంటున్న ఆయన తన కుటుంబంతో కలిసి సంతోషంగా జీవిస్తూ ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం స్నేహితులను, బంధువులను దిగ్భ్రాంతికి గురిచేసింది. సర్పంచ్ కుమారుడు, గ్రామానికి చెందిన విద్యావంతుడు కావడంతో బొల్లారంలో నిశ్శబ్దం ఆవరించింది. హర్షవర్ధన్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు అమెరికాలోని తెలుగు సంఘాలు, ప్రభుత్వ ప్రతినిధుల సహాయాన్ని కోరుతున్నారు.మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ వంతెన వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎనిమిది మంది విద్యార్థులు కారులో మౌలాలి నుంచి పోచారం వైపు వెళ్తున్నారు. వంతెన పిల్లర్ నంబర్ 97 వద్దకు రాగానే, అతివేగంగా ఉన్న కారు అదుపు తప్పి పిల్లర్?ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయివరుణ్ (23), నిఖిల్ (22) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన వెంకట్, రాకేశ్?లను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కారులో ఉన్న మిగిలిన నలుగురు విద్యార్థులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలోని ఆ జిల్లాలో విమాన తయారీ కేంద్రం?.. ఆ ప్రాంతంలో ఫిక్స్, ఆ జిల్లా దశ తిరిగింది!

అమరావతి :ఆంధ్రప్రదేశ్?లో విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు దిశగా



అడుగులు పడుతున్నాయి. బ్రెజిల్?కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ అదానీ ఏరోస్పేస్?తో కలిసి ఇక్కడ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతోంది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో భారీ పారిశ్రామిక పార్కులు, భూసేకరణ ప్రక్రియలు వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టుల రాకతో రాష్ట్రానికి రూ. వేల కోట్ల పెట్టుబడులను, వేలాది ఉద్యోగాలను తెచ్చే అవకాశం ఉంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్?లో విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అదానీ ఏరోస్పేస్?తో బ్రెజిల్?కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఎంబ్రాయెర్?కు వ్యాపార, వాణిజ్య, సైనిక విమానాలు, విడిభాగాల తయారీలో మంచి పేరుంది. ఈ సంస్థ దేశంలో విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్ రేసులో ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ కొత్త పరిశ్రమ ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఎంబ్రాయెర్ సంస్థ విమానాలు, విమానాల విడిభాగాల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.ఏపీలో ఈ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వస్తే కనుక.. అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. ఈ విమానాల తయారీ కేంద్రం కోసం అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న భూములను కేటాయించాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని విమానల తయారీ కేంద్రంగా మార్చాలని ప్లాన్ చేశారు. బెంగళూరుకు సమీపంలో ఉండటం ఈ ప్రాంతానికి ఒక పెద్ద ప్లస్ పాయింట్. సరళ ఏవియేషన్స్? సంస్థ ఎలక్ట్రికల్ వర్టికల్ టేకాఫ్‌కు ల్యాండింగ్ విమానాలను (రూ.1,300 కోట్ల పెట్టుబడితో 500 ఎకరాల్లో 6 సీటర్ల విమానాలు) తయారు చేయనుంది. వీటిని 'స్కై ఫ్యాక్టరీ'గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. 2029 నాటికి ఎయిర్? ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్లాన్ చేశారు.ఏపీ ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ పార్కు కోసం మొత్తం 20 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నారు. ఇందులో ఇప్పటికే లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన 8,844 ఎకరాల భూమి కూడా ఉంది. ఈ భూములను కొడికొండ చెక్?పోస్టు దగ్గర అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పరిధిలో ఉన్న భూములను వెనక్కు తీసుకునే ప్రయత్నాలు విజయవంతమయ్యాయని తెలుస్తోంది.. ఈ భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఇప్పటికే చుట్టుపక్కల మండలాల్లో భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.ఈ భూముల్లో విమానాల తయారీ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పారిశ్రామిక పార్కుకు భూములు చాలా అనుకూలమైన ప్రదేశంలో ఉన్నాయి. ఇవి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నాయి.. అలాగే బెంగళూరు దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా సమీపంలోనే ఉన్నాయి. ఈ కారణాల వల్ల రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మొత్తం మీద విమానాల తయారీ కేంద్రాలు కనుక ఏర్పాటు చేస్తే.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు దశ తిరిగినట్లే.

# ఏపీకి కేంద్రం శుభవార్త.. భారీగా నిధులు విడుదల, వారందరికి అకౌంట్లలో జమ!

అమరావతి :నరేగా పనులకు కేంద్రం తీపికబురు చెప్పింది. మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.740 కోట్లు విడుదల చేసింది. దీంతో సామగ్రి కొనుగోలుకు డబ్బులు అందుబాటులోకి వచ్చి, పనులు వేగవంతం అవుతాయి. కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రం ఈ నిధుల విడుదల చేయడాన్ని స్వాగతించారు.ఏపీకి కేంద్రం తీపికబురు చెప్పింది.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద మెటీరియల్ కాంపోనెంట్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి విడుదల చేశాయి. ఈ నిధుల విడుదలతో నరేగా పనులకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు డబ్బులు అందుబాటులోకి వచ్చాయి. గతంలో బిల్లులు చెల్లించడంలో జాప్యం జరిగేది. ఇప్పుడు ఈ నిధులతో ఆ సమస్య తీరుతుంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.480.87 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.259.13 కోట్లు కలిపి మొత్తం రూ.740 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ కింద ఖర్చు చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది నాలుగో విడతలో మొదటి విడతగా ఈ నిధులను విడుదల చేశారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయి. కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరగడానికి కూడా ఇది దోహదపడుతుంది. రాష్ట్రానికి కేంద్రం మెటీరియల్? నిధులు విడుదల చేయడంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల విడుదల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందన్నారు.కేంద్రం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన మెటీరియల్ పనులకు ఊతమిస్తుంది. కేంద్రం విడుదల చేసిన రూ.556 కోట్లలో, నాలుగో విడతగా రూ.480 కోట్లు, గతంలో చెల్లించాల్సిన బకాయిలు రూ.75 కోట్లు ఉన్నాయి. ఈ మొత్తాన్ని స్పర్శ అకౌంట్ ద్వారా రాష్ట్రానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 25 శాతం నిధులను, అంటే రూ.185 కోట్లను జమ చేయాల్సి ఉంటుంది. అప్పుడు మొత్తం రూ.740 కోట్లు మెటీరియల్ పనుల కోసం అందుబాటులోకి వస్తాయి. ఈ నిధులతో అక్టోబర్ వరకు పూర్తయిన మెటీరియల్ పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇది కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడటానికి సహాయపడుతుంది.'ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి కీలక



ముందడుగు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను MGNREGA పథకం కింద మెటీరియల్ భాగానికి కేంద్ర ప్రభుత్వం 480.87 కోట్ల సహాయాన్ని మంజూరు చేసింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాల ప్రయోజనం కలిగించే పనులు వేగంగా, నిరంతరంగా చేపట్టేందుకు బలమైన మద్దతు లభించింది. ఈ నిధులు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, గ్రామస్థాయి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ అంకితభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి దూరదృష్టి నాయకత్వంలో, కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారి మార్గదర్శకత్వంలో, అలాగే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమర్థ అమలుతో ఈ సహాయం గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పును తీసుకురానుంది' అంటూ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ట్వీట్ చేశారు.:

# టెన్త్ విద్యార్థులకు బంపరాఫర్.. ఫ్రీగా 10 గ్రాముల బంగారం.. మంచి ఛాన్స్, త్వరపడండి




అమరావతి :కృష్ణా జిల్లా ఉంగుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పారిశ్రామికవేత్త గుత్తా సుమన్ కుమార్ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు. పదో తరగతి పరీక్షల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 10 గ్రాముల బంగారం బహుమతిగా ఇవ్వనున్నారు. అంతేకాకుండా, ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతిలోనూ ఫస్ట్ వచ్చిన వారికి ఆయా తరగతుల సంఖ్యకు సమానమైన గ్రాముల బంగారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడమే దీని వెనుక ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.పదో తరగతి విద్యార్థులకు ఓ బంపరాఫర్.. ఫస్ట్ వస్తే బంగారం గెలుచుకోవచ్చు. కృష్ణా జిల్లా ఉంగుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ ఛాన్స్ ఉంది. పదో తరగతి పరీక్షల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 10 గ్రాముల బంగారం బహుమతిగా ఇస్తానని పారిశ్రామికవేత్త గుత్తా సుమన్‌కుమార్ ప్రకటించారు. సుమన్? ఫౌండేషన్? ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలంలో ఆయన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు జెడ్పీ హైస్కూల్‌కు లక్ష రూపాయల విలువైన క్రీడా సామాగ్రిని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ బహుమతుల వెనుక ఉద్దేశ్యమని సుమన్ కుమార్ తెలిపారు.జెడ్పీ స్కూల్?లో ఆరు నుంచి పదో తరగతి వరకు ఆయా తరగతుల్లో వార్షిక పరీక్షల్లో ఫస్ట్? ప్లేస్ సాధించిన వారికి.. ఏ తరగతి చదివితే అన్ని గ్రాముల బంగారం అందిస్తానని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎంఈవో సాంబశివరావు సుమన్?కుమార్?ను సత్కరించారు. సుమన్ ఫౌండేషన్ ద్వారా తనకు తోచిన విధంగా ఇలా సాయం అందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సుమన్ ప్రకటించిన ఈ బహుమతి ఆసక్తికరంగా ఉంది. సుమన్ ప్రకటించిన రూ.10 గ్రాముల బంగారం విలువ దాదాపు రూ.లక్షా 62 వేల వరకు ఉంది.మరోవైపు ఏపీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ మొదలయ్యాయి. ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభంకాగా.. జనరల్ విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు జరగనున్నాయి. అయితే ఏదైనా బ్యాచ్?లో 25 శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్?లో 100 శాతం మార్కులు వస్తే.. వారి పేపర్లను మళ్లీ పరిశీలించాలని ఇంటర్ విద్యామండలి అధికారులకు సూచించింది. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలతో కూడిన 'హ్యాండ్?బుక్?'ను కూడా విడుదల చేసింది. పరీక్షలు జరిగే రోజున, పరీక్ష ప్రారంభానికి రెండు గంటల ముందు ప్రశ్నపత్రాలను ఆన్?లైన్?లో కాలేజీలకు పంపనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రెండు విడతలుగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు.

# నగరవాసులకు శుభవార్త.. ఇక ట్యాంకర్లతో పని లేదు.. రూ.1,100 కోట్లతో మెగా ప్రాజెక్ట్

హైదరాబాద్: వేసవిలో నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు హైదరాబాద్ జలమండలి భారీ ప్లాన్ వేసింది. కృష్ణా, గోదావరి జలాలను అనుసంధానం చేస్తూ రూ.1100 కోట్లతో 40 కిలోమీటర్ల పైప్?లైన్ నిర్మించనుంది. దీనితో నగరంలో ట్యాంకర్ల మీద ఆధారపడే అవసరం చాలా వరకు తగ్గుతుందని.. ప్రతి ఇంటికీ సరిపడా నీటి సరఫరా జరుగుతుందని అంటున్నారు. ఈ ప్రాజెక్టుతో నగర నీటి సరఫరా వ్యవస్థ పటిష్టంగా మారుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరవాసులకు వేసవి కాలం వస్తుందంటేనే నీటి కష్టాలు గుర్తొస్తాయి. ఎండలు పెరిగే కొద్దీ నీటి అవసరం పెరుగుతుంది కానీ, మున్సిపల్ నీటి సరఫరా సమయం మాత్రం తగ్గుతుంటుంది. దీంతో సరిపడా నీరు లేక నగరవాసులు ట్యాంకర్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అయితే, ఇకపై ఆ ట్యాంకర్ల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా, ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించేందుకు జలమండలి సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ. 1,100 కోట్లతో ఒక భారీ ప్రాజెక్టును జలమండలి చేపడుతోంది. హైదరాబాద్ మహానగరంలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరాను మెరుగుపరచడానికి జలమండలి ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. దీనిలో భాగంగా కృష్ణా మరియు గోదావరి జల వనరులను అనుసంధానం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా వట్టినాగులపల్లి నుంచి రాజేంద్రనగర్?కు ఒక ప్రత్యేక పైపులైన్ వేసి, కృష్ణ, గోదావరి జలాలను కలుపుతారు. ఆ తర్వాత రాజేంద్రనగర్? నుంచి ఆరాంఘర్?కు మరో పైపులైన్?ను నిర్మిస్తారు. ఇలా కృష్ణా, గోదావరి జలాలను అనుసంధానం చేయడం వల్ల, ఏదైనా ఒక ప్రాంతంలో నీటి కొరత ఏర్పడినప్పుడు మరో వనరు నుంచి సులభంగా నీటిని మళ్లించే అవకాశం ఉంటుంది. ఈ రెండు జల వనరులను అనుసంధానం చేయడానికి సుమారు 40 కిలోమీటర్ల మేర పైపులైన్ వేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కృష్ణా



జలాలు ఆరాంఘర్? వరకు అందుబాటులో ఉండగా, గోదావరి జలాలు వట్టినాగులపల్లి వరకు వస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల మధ్యలో ఉన్న జంట జలాశయాల నుంచి కూడా నీటి సరఫరా జరుగుతోంది. ఈ నేపథ్యంలో గోదావరి, కృష్ణా జలాలను కలపడం ద్వారా నగరంలో నీటి ఎద్దడిని పూర్తిగా అధిగమించాలని జలమండలి భావిస్తోంది. దీనికి అదనంగా గోదావరి 2, 3 దశల ప్రాజెక్టు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే రోజుకు మరో 307 ఎంజీడీల అదనపు నీరు నగరానికి అందుబాటులోకి వస్తుంది. సాధారణంగా వేసవిలో నీటి సరఫరా సరిగా లేక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుంది. ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. ఈ అనుసంధాన ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జలమండలి ఎండీ ఆదేశించారు. ఈ భారీ ప్రాజెక్టు అమలులోకి వస్తే నగరం యొక్క నీటి సరఫరా వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.:

## ఆడ 'తోడు' కోసం పులి 400 కి.మీ లాంగ్ జర్నీ..




హైదరాబాద్:మహారాష్ట్ర నుంచి 400 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణలోకి ప్రవేశించిన మగ పులి భువనగిరి ప్రాంతంలో కలకలం సృష్టిస్తోంది. ఆడ పులి కోసం ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకున్న ఈ పులి ప్రయాణం అటవీ అధికారులకు, ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. వేటగాళ్ల ఉచ్చులు దీని ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని అటవీ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన ఒక మగ పులి ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా తిప్పేశ్వర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి చెందిన ఈ పులి.. తన భాగస్వామి (ఆడ పులి) కోసం ఏకంగా 400 కిలోమీటర్ల మేర ప్రయాణించి ఇక్కడికి చేరుకోవడం గమనార్హం. తెలంగాణలోని ఐదు ఉమ్మడి జిల్లాల మీదుగా సాగిన ఈ పులి ప్రయాణం అటు అటవీ అధికారులను, ఇటు ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ మగ పులి కొన్ని నెలల క్రితమే ఆదిలాబాద్?లోని బోథ్ అడవుల్లోకి ప్రవేశించింది. శీతాకాలం పులుల సంతానోత్పత్తికి అనువైన సమయం కావడంతో.. జత కోసం అన్వేషిస్తూ ఇది ఆదిలాబాద్ నుంచి నిర్మల్, మంచిర్యాల, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుంది. సాధారణంగా మగ పులులు భాగస్వామిని వెతుక్కుంటూ రోజుకు 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలవని, పగటిపూట విశ్రాంతి తీసుకుని సూర్యాస్తమయం సమయంలో వేట సాగిస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఈ పులి తన ప్రయాణంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ మీదుగా వెళ్లినప్పటికీ.. అక్కడ ఉన్న ఆడ పులులను కలవలేకపోయింది. బహుశా అక్కడి ఆడ పులుల సంకేతాలను ఇది పసిగట్టలేకపోయి ఉండవచ్చని లేదా అక్కడి పులులు దీనిని తిరస్కరించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా పులులు తమ భాగస్వామిని ఆకర్షించడానికి చెట్లపై గోర్లతో గీతలు పెట్టడం, మూత్రం ద్వారా వాసనను వెదజల్లడం వంటి సంకేతాలను ఉపయోగిస్తాయి. శారీరక బలాన్ని బట్టి పులులు తమ భాగస్వాములను ఎంచుకుంటాయి.తెలంగాణ అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు అమర్చే విద్యుత్ తీగలు, ఉచ్చులు ఈ పులి ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2024లో 'జానీ' అనే పులి కూడా ఇలాగే 300 కిలోమీటర్లు ప్రయాణించిన ఉదంతాన్ని అధికారులు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం యాదాద్రి పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. పులి సంచారంపై నిఘా ఉంచామని అటవీ శాఖ స్పష్టం చేసింది.

## నోటితో చెప్పలేక చీటీపై రాసివ్వాల్సిన పరిస్థితి.. ఇకనైనా మా ఊరి పేరు మార్చండి మహాప్రభో..!

హైదరాబాద్: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఒక కుగ్రామానికి రెవెన్యూ రికార్డుల్లో ఉన్న అసభ్యకరమైన పేరు దశాబ్దాలుగా అవమానాన్ని మిగిల్చుతోంది. సుమారు 150 కుటుంబాలు నివసించే ఈ గ్రామానికి 'నందిగూడ'గా పేరు మార్చుకున్నా.. కీలకమైన రెవెన్యూ దస్త్రాల్లో పాత పేరే కొనసాగుతోంది. ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్?బాబు అసెంబ్లీలో ప్రస్తావించినా.. అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏ గ్రామానికైనా ఆ ఊరి పేరు ఒక గర్వకారణం. కానీ.. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్?నగర్ మండలంలోని ఒక కుగ్రామానికి మాత్రం తమ ఊరి పేరే ఒక శాపంగా మారింది. రెవెన్యూ రికార్డుల్లో ఆ గ్రామం పేరు లంలిలిలిగూడ అని ఒక అసభ్యకర పదాన్ని పోలి ఉండటంతో.. అక్కడ నివసిస్తున్న సుమారు 150 కుటుంబాలు దశాబ్దాలుగా తీవ్ర అవమానాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటీవల సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్?బాబు ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో ఈ విచిత్ర సమస్య రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది.వంజీరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ గ్రామంలో అంతా వ్యవసాయంపై ఆధారపడి జీవించే సామాన్యులే. కాగజ్?నగర్ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం.. రికార్డుల్లో ఉన్న పేరు కారణంగా వీరు బయటి ప్రపంచంలో తలెత్తుకోలేకపోతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లినప్పుడు.. అక్కడ మహిళా ఉద్యోగులు ఉంటే గ్రామ పేరును పలకడానికి కూడా సాహసించలేక, కాగితంపై రాసి ఇస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులు కూడా పాఠశాలల్లో, కళాశాలల్లో తమ ఊరి పేరు చెప్పడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ అవమానాన్ని భరించలేక గ్రామస్థులు సుమారు 20 ఏళ్ల క్రితమే తమ ఊరిని 'నందిగూడ'గా మార్చుకున్నారు. గ్రామం వద్ద కొత్త బోర్డును కూడా ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ శాఖల రికార్డుల్లో 'నందిగూడ' అనే కనిపిస్తోంది. అయితే.. కీలకమైన రెవెన్యూ రికార్డులు పహాణీలు, భూమి పత్రాల్లో మాత్రం ఇంకా పాత పేరునే కొనసాగిస్తున్నారు. దీనివల్ల భూమి క్రయవిక్రయాలు లేదా ఇతర ధ్రువపత్రాల సమయంలో పాత పేరు తప్పనిసరి అవుతోంది, ఇది గ్రామస్థులకు తీరని వేదనను మిగుల్చుతోంది.గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో.. గ్రామస్థులు ఎమ్మెల్యే హరీశ్?బాబును ఆశ్రయించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఆయన ఈ విషయాన్ని శాసనసభలో లేవనెత్తారు. ఒక ఊరి పేరు గౌరవప్రదంగా ఉండటం ఆ గ్రామస్తుల హక్కు అని.. వెంటనే రెవెన్యూ దస్త్రాల్లో మార్పులు చేయాలని కోరారు. అయినా ఇప్పటి వరకు అధికారులు తమ గ్రామం పేరును మార్చలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఊరు పేరు కోసం ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## ఈ స్కూళ్లో సీటు వస్తే ఇంటర్ వరకు అక్కడే.. కార్పొరేట్ వసతులతో.. ఇంగ్లీష్ మీడియం, భోజనం, వసతి అన్నీ ఫ్రీ..

హైదరాబాద్: గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రకటన విడుదలైంది. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవచ్చు. జనవరి 28 నుంచి దరఖాస్తులు ప్రారంభం. ఖమ్మం జిల్లాలో కారేపల్లి, టేకులపల్లిలో ఈ పాఠశాలలున్నాయి. వృత్తి విద్యా కోర్సులతో పాటు స్పోర్ట్స్, యోగా, కరాటే శిక్షణ కూడా అందిస్తారు. నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల్లో (మోడల్ స్కూల్స్) 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రకటన విడుదలైంది. ఈ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ప్రవేశాలు ఉంటాయి. సీటు వచ్చాక ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు, అది కూడా ఇంగ్లీష్ మీడియంలో. ఈ స్కూళ్లలో ఉచిత విద్యతో పాటు రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, జనవరి 28 నుంచి దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 28 చివరి తేదీ.ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలో రెండు మోడల్ స్కూల్స్ ఉన్నాయి. కారేపల్లి, టేకులపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఈ స్కూళ్లలో చేరేందుకు చాలా మంది ఆసక్తి చూపుతుండటంతో.. ప్రవేశాలకు ఏటా పోటీ పెరుగుతోంది. ఆరో తరగతిలో 100 సీట్లు ఉండగా, ఏడు నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీలను ప్రవేశ పరీక్షల ఆధారంగా భర్తీ చేస్తారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా




ఇంటర్మీడియట్ ప్రవేశాలు జరుగుతాయి.ఇక్కడ చదువుకునే బాలికలకు ప్రత్యేకంగా వసతి సౌకర్యం కల్పిస్తారు. ఇక్కడ చదువుతో పాటు.. తొమ్మిదో తరగతి నుంచి విద్యార్థులకు ఐటీ, వ్యవసాయం, కుట్టుపని, టూరిజం, బ్యూటీషియన్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్, డేటా ఎంట్రీ వంటి 26 రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. వీటిల్లో నుంచి విద్యార్థులు ఏవైనా రెండింటిని ఎంచుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ, యోగా, కరాటే విద్యను కూడా నేర్పించనున్నారు.

ఈ స్కూళ్లలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం, ఫీజు, చివరి తేదీ, పరీక్షా విధానం వంటి వివరాలు

ఏదైన ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు.

జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు వెబ్?సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఓసీ అభ్యర్థులు రూ. 200,

బీసీ, ఎస్టీ, ఎస్సీ, ఈడబ్ల్యూఎస్, పీహెచ్? విద్యార్థులు రూ. 125 దరఖాస్తు ఫీజు చెల్లించాలి.

ప్రవేశ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో 100 మార్కులకు ఉంటుంది.

ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్ల సబ్జెక్టుల నుంచి ఒక్కో దానిలో 25 ప్రశ్నలు వస్తాయి.

ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం, ఆంగ్లం నుంచి ప్రశ్నలు ఉంటాయి.

ఏప్రిల్ 9 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈక్రమంలో టేకులపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ, టేకులపల్లి, కారేపల్లి స్కూళ్లకు ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు., విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఆదర్శ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు.

## రేషన్ లబ్ధిదారులకు అలర్ట్.. వారి కార్డులు రద్దు, మట్టుదలైన ఏరివేత..!

హైదరాబాద్: అక్రమ రేషన్ బియ్యం రవాణాను అరికట్టేందుకు, ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు చేరేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అనర్హుల వద్ద ఉన్న తెల్ల రేషన్ కార్డులను గుర్తించి, వాటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేసింది. క్షేత్రస్థాయి విచారణ తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని, అర్హులకు అన్యాయం జరగదని అధికారులు భరోసా ఇస్తున్నారు.తెలంగాణలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, ప్రభుత్వ ఫలాలను నిజమైన పేదలకు చేరవేసే లక్ష్యంతో పౌరసరఫరాల శాఖ భారీ ఆపరేషన్?కు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అనర్హుల చేతుల్లో ఉన్న తెల్ల రేషన్ కార్డులను గుర్తించి.. వాటిని ఏరివేసే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే క్షేత్రస్థాయి అధికారుల ద్వారా బోగస్ కార్డుల చిట్టాను సిద్ధం చేసిన ప్రభుత్వం.. ఆ జాబితాను జిల్లాల వారీగా పంపిణీ చేసింది.ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇక్కడ సుమారు 2,027 చౌక ధరల దుకాణాల పరిధిలో 9.60 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. అయితే, ప్రాథమిక విచారణలో దాదాపు లక్షకు పైగా కార్డులు అనర్హుల వద్ద ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రాష్ట్ర స్థాయి నుంచి అందిన జాబితాను మండల రెవెన్యూ అధికారులు ప్రస్తుతం డీలర్లకు అందిస్తున్నారు. ప్రతి కార్డుదారుని వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నారో లేదో నిర్ధారించనున్నారు.రేషన్ కార్డు కలిగి ఉండటానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండటం, వార్షిక ఆదాయం రూ. 6 లక్షల కంటే ఎక్కువగా ఉండటం, ఇన్?కమ్ ట్యాక్స్ చెల్లిస్తున్నవారు, రెండున్నర ఎకరాల కంటే ఎక్కువ తరి (సాగు) భూమి ఉన్నవారని అనర్హులుగా గుర్తిస్తున్నారు. చాలా చోట్ల ప్రభుత్వ ఉద్యోగం ఉన్నప్పటికీ ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ పాత పద్ధతిలో తెల్ల రేషన్ కార్డులు పొంది బియ్యం తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. ఇటీవల కొత్తగా కార్డులు పొందిన వారిలో కూడా పెద్ద సంఖ్యలో అనర్హులు ఉన్నట్లు సమాచారం.ఈ ఏరివేత ప్రక్రియపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. కేవలం జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన కార్డు రద్దు కాదని.. క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. అర్హులైన పేదలకు ఎట్టి




పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని, కేవలం వ్యవస్థను ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ బోగస్ కార్డుల ఏరివేత ద్వారా మిగిలే బియ్యాన్ని, నిధులను నిజమైన పేదల సంక్షేమం కోసం వినియోగించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఆశ చూపి.. రూ. 2.58 కోట్లు కొట్టేసి.. 'జేడీ' భార్యను మోసగించిన నలుగురు అరెస్ట్


హైదరాబాద్: స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వి.వి. లక్ష్మీనారాయణ భార్య ఊర్మిళను రూ. 2.58 కోట్లు మోసం చేసిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మయన్మార్ కేంద్రంగా సాగుతున్న ఈ స్కామ్?లో మ్యూల్ ఖాతాలు సరఫరా చేసిన బిహార్, పశ్చిమ బెంగాల్?కు చెందిన నలుగురిని పట్టుకున్నారు.రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, సీబీఐ మాజీ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ భార్య ఊర్మిళను స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో మోసగించిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. మయన్మార్ కేంద్రంగా సాగుతున్న ఈ భారీ స్కామ్?లో మ్యూల్ ఖాతాలను సరఫరా చేసిన బిహార్, పశ్చిమ బెంగాల్?కు చెందిన నలుగురు నిందితులను పోలీసులు పట్టుకున్నారు.గత ఏడాది నవంబర్ నెలలో ఊర్మిళ వాట్సప్ నంబరుకు 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్చేంజ్ గ్రూప్-20' పేరుతో ఒక లింక్ వచ్చింది. తమ సంస్థలో పెట్టుబడి పెడితే ఏకంగా 500 రెట్లు లాభం వస్తుందని సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. ట్రేడింగ్‌పై పెద్దగా అవగాహన లేకపోవడంతో ఆమె




తన భర్త సహాయం కూడా తీసుకున్నారు. నిందితులు తాము మార్కెట్ నిపుణులమని నమ్మబలుకుతూ ఆమెను ట్రాప్?లోకి లాగారు.డిసెంబర్ 24 నుండి జనవరి 5 వరకు కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే 19 విడతలుగా బాధితురాలి నుంచి రూ. 2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. వారి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ఆమెకు రూ. 2 కోట్ల లాభం వచ్చినట్లు గ్రాఫిక్స్ ద్వారా చూపించి నమ్మకం కలిగించారు. అయితే.. ఆ సొమ్మును విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా ట్యాక్సుల పేరుతో మరికొంత సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు జనవరి 5న 1930 హెల్ప్?లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. ఈ మోసం వెనుక మయన్మార్ ముఠా హస్తం ఉన్నట్లు గుర్తించారు. నిందితులకు బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన బిహార్, బెంగాల్?కు చెందిన నలుగురిని ట్రాన్సిట్ వారెంట్?పై హైదరాబాద్?కు తరలించారు. ఈ ముఠా కాజేసిన సొమ్ములో సుమారు రూ. 45 లక్షలను పోలీసులు ఫ్రీజ్ చేయగలిగారు. విద్యావంతులు, ఉన్నత స్థాయి వ్యక్తులే లక్ష్యంగా సాగుతున్న ఈ 'ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్స్' పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అపరిచిత వాట్సప్ గ్రూపులు, అధిక లాభాలు చూపే లింకుల పట్ల జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Caravan tourism launched from Suryalanka to Hyderabad to boost tourism: Collector




Royal journalism (Bapatla) January 28: As part of efforts to strengthen the tourism sector, the State government has introduced caravan tourism services from Suryalanka to Hyderabad, said District Collector Dr. V. Vinod Kumar.The Collector reviewed tourism development initiatives with officials under the Swadesh Darshan scheme during a meeting held on Wednesday. He said the government has introduced specially designed caravans—home-like vehicles equipped with all travel amenities—to offer tourists a unique travel experience.He noted that caravans have been introduced at four locations across the State for the first time, and it is a matter of pride that one caravan has been allotted to the Suryalanka tourist destination in Bapatla district. The caravan will operate between Suryalanka and Hyderabad, covering various tourist destinations en route.The Collector said the initiative aims to provide high-quality services to tourists while promoting tourism growth. The Andhra Pradesh Tourism Development Corporation (APTDC) has made these services accessible to the public. Tourists can book the caravan through the APTDC portal, he added.Explaining the facilities, the Collector said the caravan offers a homely environment with modern amenities. Tourists can halt at hotels of their choice for meals during the journey. For safety reasons, parking arrangements will be made at tourism department hotels, government office premises or near police stations. After visiting tourist spots during the day, travellers can relax and stay overnight in the caravan.The vehicle is equipped with convertible seating-cum-beds, television, refrigerator, washroom and other modern facilities, enabling tourists to travel and stay comfortably. The cost for a two-day journey is ?85,000 for up to 12 passengers, he said, and instructed officials to create wider awareness about the service.The Collector also directed officials to expedite the introduction of houseboat services for tourists. With the increasing number of visitors, he stressed the need to complete the Perali Canal development works at the earliest to facilitate scenic and enjoyable boat journeys in a pleasant environment.District Tourism Officer Ali Asgar, RDO P. Gloria, project manager, and officials from allied departments were present at the meeting.



# A call for commitment in education

With quality in higher education intrinsically tied to a strong foundation laid at the primary level, the real transformation lies in empowering and inspiring teachers and fostering ethical academic environments The successful implementation of the New Education Policy NEP – 2020 depends on its total acceptance at every level. Most important among them are the State governments and then those implementing it at the grassroots. The level of excellence and quality in higher education organically depends on the quality and excellence achieved at the primary school level and sustained up to the senior secondary level. This is the simplest equation, obvious to all those working in the arena. In education, one could safely attribute the attainment of excellence and innovations to the teachers, and what happens between them and the learner, at the professional level and also at personal, emotional and empathetic levels. It is the total commitment of the individual teacher, right from the primary school to the highest levels, that alone would make a positive difference in an objective and purposeful implementation of the policy.It would be worthwhile to recall an example of a nation that overcame its destruction and humiliation through serious attention to education, beginning with school education. After WWII, devastated, destroyed and humiliated, Japan began its reconstruction by prioritising education in its primary schools and respecting and supporting their teachers. Maximum learning, brain development, and the essence of growing up take place there. If a child observes all along a dedicated and committed work culture, observes how much value is accorded to the maximum utilisation of time, and finds his teachers always full of inspired confidence, proud of being the creators of the future of the nation, could he ever forget any one of these attributes when he takes over the reins of some assignment as his time approaches? In contrast to this, a reluctant, unconcerned, lethargic approach to the change in an educational institution



could indeed be injurious to all concerned.Unfortunately, we in India suffer from such an approach on a pretty wide scale. This is supported by several other factors. Some of the State governments are opposing the NEP–2020; they have declared their intention to have their own policy of education. Technically, they may do so, but will it serve the larger cause of the nation, its progress and development? Will it help the young, sensitive learners with loads of dreams before them? The NEP–2020 is an outcome of an unprecedented consultation in which everyone had a chance to participate.The need to move ahead as a single, integrated and cohesive national unit is the only alternative in the fast-changing world of education, which is moving much beyond the mere knowledge society or even a wisdom society! It is not easy even to predict what would be the shape of the academic scenario in the next ten years! On one side, the ICTis pouring in new potentialities that could transform the learning opportunities and alternatives, and greatly impact the nature of the age-old teacher — taught relationship! On the other, new concerns are developing because of human migrations, and consequent demographic, cultural and social changes. It would necessarily impact education, culture, and mother-tongue related sensitivities, apart from those of religions and faiths. The single-modal situations are getting converted into multi-modal in several nations, and that requires a fresh strategy for handling it. These are not easy propositions, as is made evident from reports emerging from several countries that had earlier experience only of a single language, monolithic culture and one religion! India is lucky in this respect, but it is creating issues that could seriously impede even the much-needed implementation of a dynamic education policy. It is beautifully expressed by Robert Carneiro: "Indeed, we are witnessing the emergence of a new breed of culture: that developed by Homo connectus or colleagatus — a culture of online networking made possible by the immediacy of modern information and communication technologies. It is important to note that the initial stages of connectivity are directly linked to the needs of Homo economicus, increasing his mastery of the world."Let it also be realised that new knowledge being discovered and created is mostly for development, growth and progress. Mostly, it focuses on bringing the best out of the mind only, completely ignoring the 'Heart', out of the synergy of the trio that Gandhi had proposed much earlier: bring the best out of 'Head, Hand and Heart'! India just cannot ignore the other two, because of its specific needs. Actual priorities could be readjusted depending on the emerging scenario. The majority of the young persons in India aspire to get a job after completing their education. They are neither trained in adequate skills nor transformed in attitude to consider the power of ideas and imagination they are blessed with, along with the skills of creativity and inherent human curiosity! Another factor that deserves serious deliberation was pointed out by Albert Einstein around a century ago: "The most important human endeavour is the striving for morality in our actions. Our inner balance and even our existence depends on it."This must become the prime objectiveof NEP–2020, in its implementation. Too much technology and AI could create more obstructions in this sphere shortly. In other words, almost the entire process of knowledge development is for a cosmocratic society that is already in a pretty well-established state, and occupying increasingly larger space for itself. Needless to reiterate, the social, cultural, economic, linguistic and religious factors shall always make their presence felt — but sadly enough, handling these would gradually become more and more complex, if sensible and sensitive actions are not properly initiated well in time and with sincere and ethical considerations. The implementation of the NEP–2020 shall have to remain alert to such developing situations. Academic autonomy is often the subject of certain actual and presumed intrusions that academics do not necessarily relish. It is ultimately the responsibility of universities, colleges and other institutions to decide how they will implement the policy, and harmonise with the indications given to them by central and State agencies. The professional credibility of every institution is determined by the academic stature and professional contributions of its academic faculty.Faculty members need to remember that no profession diminishes in public esteem and credibility due to external factors — it is always internal factors that matter, and the most significant is the moral and ethical component, as has been proved in numerous instances. The quality of the academic contributions, the new knowledge generated, and the new applications suggested make a very positive difference in restoring it! Maintaining high professional standards requires a serious commitment to both the profession, values and the learners.Education policies have to be dynamic — more dynamic than in the past. In the future, changes will occur more frequently than in the past.The most significant consequence of this will be the increasing acceptance of professional responsibility by academics. Regardless of the level at which they impart knowledge, create knowledge, and acquire new knowledge, it is their personal as well as institutional confidence that 'we are the creators of future generations and builders of new India' that would make all the difference. Aim at perfection, excellence will certainly follow and become visible.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Aging dams: India's struggle to manage flood risks in a changing climate

The monsoon season has now enveloped the entire subcontinent. While intense and prolonged heatwaves threatened human lives before the rains, the country is now grappling with a different set of challenges-erratic and heavy rainfall, both driven by climate change. These unpredictable downpours are making the management of large dams and reservoirs increasingly difficult in India.Reports from Himachal Pradesh have confirmed damage to the Patikari Hydroelectric Project (HEP) and the Jiwa Small HEP due to cloudbursts. In Kangra district, several workers from the under-construction Indira Priyadarshini Hydel Project went missing after a flash flood struck the site on June 25. In southern India, dams remain on high alert as heavy rains persist across the region. Thirteen shutters of the Mullaperiyar Dam were opened to release water into the Periyar River, with the water level approaching full capacity. The situation is likely to deteriorate further in the coming months, potentially leading to rain-related disasters.In October 2023, a sudden calamity in Sikkim became a pivotal moment in the discourse on dam safety and climate change. A Glacial Lake Outburst Flood (GLOF) from South Lhonak Lake triggered devastation at the 1,200MW Teesta 3 hydropower project in Chungthang, claiming 42 lives and affecting 88,000 people throughout the Teesta basin. This tragedy ignited urgent discussions about the management, safety, and long-term sustainability of dams across India.India ranks as the third-largest dam-owning country in the world, following China and the United States. According to the National Register of Large Dams 2023, the country has over 6,200 large dams. Of these, around 70 per cent are more than 25 years old, 1,034 are between 50 and 100 years old, and 234 are over a century old. Recent inspections have revealed that two dams have critical defects that could lead to failure, while 183 others have issues requiring urgent intervention.Although India's dam safety standards are on par with those of developed countries, there have been several notable cases of dam failures and poor maintenance. Passed as a response to deficient surveillance and maintenance, India came up with the Dam Safety Act in 2021 for "proper surveillance, inspection, operation and maintenance of selected dams to prevent dam failures and ensure their safe functioning". It gave way to the formation of a National Committee on Dam Safety to oversee dam safety policies and regulations, a National Dam Safety Authority to look into implementation issues involving States, a State Committee on Dam Safety (SCDS) and State Dam Safety Organisation (SDSO). The law also calls for comprehensive safety reviews of all dams by an independent panel of experts, besides making it compulsory for the dam owners to take time-bound safety actions.Crucially, the Act mandates the implementation of emergency action plans and early warning systems (EWS) — measures that were missing at the Sikkim hydroelectric project.



Former Union Power Minister RK Singh publicly acknowledged that the presence of an EWS could have significantly reduced the damage to the Teesta II dam at Chungthang. Similarly, an investigation into the 2014 Beas River tragedy — where 24 students from Andhra Pradesh were swept away by the sudden release of 450 cumecs of water — highlighted the lack of an EWS at the Larji Dam in Himachal Pradesh. The report cited "a complete disconnect between the generation engineering team and barrage staff" as one of the primary causes of the incident. The incident was cited by Himachal Pradesh chief secretary Prabodh Saxena in 2023 when he pitched for stringent action against dam authorities for failing to fulfil their duties. Saxena had pointed out that though a part of the devastation is bound to be natural, the responsibility of the dam authorities must also be fixed for failing to comply with the laws."It is time to send notices and not letters or reminders," the chief secretary had told the officers, attributing the damage to negligence in adhering to dam safety checks as per the Dam Safety Act 2021. In January this year, the Supreme Court expressed dissatisfaction with the slow implementation of the Dam Safety Act. During a hearing on the Mullaperiyar Dam case, the Apex Court criticised the executive for failing to act promptly, stating that it had yet to "rise from its slumber" despite the Act being passed by Parliament. The court also rebuked the central Government for its delay in establishing the National Committee on Dam Safety, which was legally required to be formed within 60 days of the Act taking effect.The slow pace of early warning system (EWS) installations has become a growing concern as well. Since the Dam Safety Act was passed, less than 4 per cent of large dams have been equipped with EWS. Questions are also being raised about the adequacy of manpower to effectively implement the Act. Following the establishment of the National Dam Safety Authority (NDSA), over 200 officials from the Central Water Commission (CWC) were reassigned to the NDSA secretariat and given additional responsibilities. This shift has impacted the functioning of the CWC, which plays a vital role in overseeing the control, conservation, and management of India's water resources.Experts believe that the Dam Safety Act holds significant potential to address existing gaps, provided it is implemented without delay. The World Bank, a key funding partner in India's ambitious Dam Rehabilitation and Improvement Project (DRIP), has highlighted the growing challenges posed by erratic rainfall patterns and their impact on dam safety.Under DRIP Phases II and III, and with financial support from both the World Bank and the Asian Infrastructure Investment Bank, India plans to rehabilitate 736 dams across 19 states over 10 years, with a total budget allocation of `10,211 crore. However, positive outcomes can be realised promptly only when political will, bureaucratic efficiency, financial prudence, and institutional capacity align and work together in harmony. Additionally, investments must prioritise technologies that are affordable, socially and culturally appropriate, and environmentally sustainable.The season of heightened flood fears has arrived once again. With the Dam Safety Act in force since 2021, the Government's responsibility and accountability for preventing such disasters have become even more pronounced.Making data public and ensuring that standard operating procedures are robust and accessible to people may be a good starting point to achieve the objectives.


# Reviving India's Ancient Travel Legacy

Today, with rising environmental consciousness and expanding highway networks, eco-tourism along national and state highways is emerging as a promising frontier — melding nature conservation, cultural heritage, and rural prosperityHistorically, travel tourism in India is 2,500 years old, dating back to the creation of urban settlements by the Indus Valley Civilisation. During the medieval period, food dhabas (eateries) known as sarais were the main harbinger of intercultural food and travel tourism along the Grand Trunk Road, which was the main artery for trade at the time.However, modern tourism in India started after Independence when the Tourist Traffic Committee was set up in 1948, which recommended ways to promote tourism in the country. Tourism is the most important driving force of the economy in both developed and developing nations. To regulate tourist behaviour, the concept of eco-tourism has now become the hallmark of clean and nature-friendly tourism.Late Ignatius Amaduwa Atigbi was one of the key figures in planning global tourism, and is recognised as the 'Father of World Tourism Day' since 1979, when the United Nations World Tourism Organisation accepted his proposal to celebrate 27 September as World Tourism Day.Tourism in India has been steadily becoming a key driver of the country's economic growth. Tourism directly contributes 2.78 per cent to GDP, and if we add the indirect contribution, it adds up to 5.82 per cent. Not only that, tourism contributes to around 8 per cent of direct and indirect employment. In 2024, people spent `21 trillion on tourism and created 46 million jobs, with projections to reach `35 trillion by 2025.As tourism grows, more emphasis is being laid on eco-tourism — both for environmental reasons and to promote the sustainable use of the country's diverse landscapes and natural features. One of the emerging opportunities for eco-tourism lies along national and state highways, which pass through varied landscapes.Over the last 10 years, the national highways network has grown by 60 per cent — from 91,287 km in 2014 to 146,955 km in 2024 — offering tremendous economic opportunity.All over the world, especially in European countries and the United States, highway motels and resorts are the backbone of tourism and, by extension, the economy. It is worthwhile to examine successful examples of highway tourism initiated by forest departments, which not only spread messages of conservation but also show how natural beauty can enhance the travel experience and generate wealth in the hinterlands. One such iconic example is Cheetal Grand, located around 100 km from Delhi on the Delhi–Dehradun highway, situated on the outskirts of Khatauli town in Muzaffarnagar district, Uttar Pradesh. The Divisional Forest Officer overseeing Muzaffarnagar district established a highway eco-tourism eatery in 1974 in Khatauli with the help of Mr NM Khan, an experienced food expert.He founded the Cheetal Deer Park Restaurant beside the Upper Ganga Canal, offering visitors a unique experience of dining amidst wildlife enclosures. With the dedication of Mr Khan and the high quality of food, excellent staff behaviour, and an ambience set in sylvan surroundings — with the support of his sons — Cheetal grew by leaps and bounds.Gradually, the owner established Cheetal Grand at National Highway 58, where they had a larger space to attract nature lovers by creating a mini-zoo, especially featuring birds from around the world.It was superbly maintained by Mr Urooj Nisar, the Managing Director of Cheetal Motels. It is now a world-class restaurant, known for the brand value of its food and natural ambience. When the highway route shifted, the restaurant reopened near the Khatauli bypass and continues to draw massive footfall. The puffy omelette, pakoras, toasts, and sandwiches are particularly popular, not to mention the mouth-watering rajma-chawal. Around 40 per cent of visitors come specifically for these items. Local entrepreneurs also sell their handmade crafts here — like Khurja pottery — making it an international-standard success story in roadside eco-tourism.However, the present facility does not quite match the previous one, which was on a larger plot in Khatauli and had more cultural appeal. Due to increased traffic to Dehradun and Mussoorie, the newer site is often crowded.Yet, it still reflects civilisational values in its management, staff selection, and the quality and variety of food. If Indian entrepreneurs wish to replicate this model, Cheetal Grand is an excellent example to follow. Several similar spots are emerging across the country, but they need scaling up and better integration of India's civilisational ethos. Smile Stone, another elegant small restaurant, located 90 km from Pune and 20 km from Ahmednagar, offers a variety of cuisines and is a favourite with travellers. Punjabi dhabas also serve some of the best roadside food, although many still need improvements in hygiene and cleanliness to become true brand experiences.A few — like Amrik Sukhdev Dhaba on the Delhi–Chandigarh highway, Puran Singh ka Dhaba in Ambala, and Haveli on the Jalandhar–Ludhiana highway — attract many tourists with their North Indian offerings and charming ambience. Likewise, Saravana Bhavan, the South Indian restaurant chain, is now a pan-Indian phenomenon offering excellent South Indian fare. The future of wealth creation in rural and semi-rural areas lies in landscape eco-tourism along highways, offering both employment opportunities and relaxation for the middle class looking to escape the urban cacophony and pollution.The Government of India should establish an Eco-Development Board to plan not just forest-based eco-tourism, but also a structured framework for highway landscape management. A national and state-level structure is vital to meet climate goals. The new tourism policy should mandate that highway restaurants reserve space to showcase local cultural traditions, tree species, handicrafts, small-scale industrial products, tribal arts, medicines, and other artisan items. There is an urgent need to broaden the economic ecosystem — and highway eco-tourism may be the catalyst that propels India closer to its goal of becoming a developed nation.



రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







# అందుకే భారత్, పాక్‌కు ఈజీ గ్రూప్.. ఐసీసీపై గవాస్కర్ ఫైర్!




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ)?పై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్?కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026?లో భారత్, పాకిస్థాన్ జట్లను ఒకే గ్రూప్?లో ఉంచడం, పసికూన దేశాలతో గ్రూప్ సీడింగ్ తీయడాన్ని తప్పుబట్టాడు. వాణిజ్య ప్రయోజనాల కోసమే ఐసీసీ ఇలా గ్రూప్ సీడింగ్ చేసిందని ఓ దినపత్రికకు రాసిన కాలమ్?లో గవాస్కర్ విమర్శించాడు. భారత్, పాకిస్థాన్?లు సునాయసంగా తదుపరి రౌండ్ చేరుకునేలా నమీబియా, అమెరికా, నెదర్లాండ్స్?తో కూడిన గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్?లు ఉంచిందని ఆరోపించాడు.'సాధారణంగా జరిగే ప్రతి ఐసీసీ టోర్నీలానే.. ఈసారి కూడా భారత్, పాకిస్థాన్?లను ఒకే గ్రూప్?లో ఉంచారు. కేవలం ఈ రెండు దేశాల మధ్య కనీసం ఒక మ్యాచ్ నిర్వహించాలని, తద్వారా వచ్చే ఆదాయం, వ్యూయర్?షిప్?ను క్యాష్ చేసుకోవాలనే ఐసీసీ ఇలా ప్లాన్ చేసింది. భారత్, పాకిస్థాన్ జట్లు సునాయసంగా తదుపరి రౌండ్ అయిన సూపర్-8కు చేరుకునేలా ఈజీ గ్రూప్?ను సిద్ధం చేశారు. గ్రూప్ దశలో పెద్ద జట్లు పసికూనలతో తలపడుతుండటంతో సూపర్-8 నుంచే అసలు పోరు మొదలవ్వనుంది.టీ20 ప్రపంచకప్?లో 2 భారత జట్లు బరిలోకి దిగితే రెండు ఫైనల్ చేరుతాయి: గవాస్కర్టీ20 ప్రపంచకప్?లో 2 భారత జట్లు బరిలోకి దిగితే రెండు ఫైనల్ చేరుతాయి: గవాస్కర్అయితే ఈజీ గ్రూప్?లో ఉన్నా పాకిస్థాన్?కు అంత ఈజీ కాదు. గత ప్రపంచకప్?లో పాకిస్థాన్ పసికూన జట్ల చేతిలో ఓటమిపాలైంది. ముఖ్యంగా అమెరికా చేతిలో ఓడింది. ఈ సారి ఆ జట్టు కాస్త జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అమెరికా ఆటగాళ్లు మేజర్ లీగ్ క్రికెట్ ద్వారా కావాల్సిన అనుభవం పొందారు. మరింత బలంగా తయారయ్యారు. క్లిష్ట పరిస్థితుల్లో ఎలా ఆడాలో కూడా తెలుసుకున్నారు. ఈ సారి కూడా పాకిస్థాన్?కు అమెరికా షాక్ ఇవ్వవచ్చు.భారత్, పాక్?లు సునాయసంగా సూపర్ 8కు చేరుకుంటాయి. అయితే పాకిస్థాన్ నిలకడలేమి ప్రదర్శన ఆ జట్టుకు ఇబ్బందులు కలిగించవచ్చు.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. ఫిబ్రవరి 7 నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుండగా.. తొలి మ్యాచ్?లో అమెరికాతో భారత్ తలపడనుంది. భారత్, పాక్ మ్యాచ్ కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న జరగనుంది.

పాక్ హైడ్రామా

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే విషయమై దాయదీ పాకిస్థాన్ నాటకం ఆడుతోంది. టోర్నీ?లో పాల్గొనమని, భారత్?తో మ్యాచ్?ను బహిష్కరిస్తామని మీడియాకు లీకులు ఇస్తూ. ఐసీసీని బ్లాక్?మెయిల్ చేసే ప్రయత్నం చేస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్? 2026 ఆడకుండా బంగ్లాదేశ్?ను ఉసిగొల్పిన పాకిస్థాన్.. ఆఖరికి ఆ జట్టును ఆగం చేసింది. తాము అండగా ఉంటామని చెప్పి సైడ్ అయ్యింది. పాకిస్థాన్?ను నమ్ముకొని బంగ్లాదేశ్ తీవ్రంగా నష్టపోయింది.


ఐసీసీ ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే పాకిస్థాన్ జట్టును పీసీబీ తుది నిర్ణయం ప్రకటించినా.. టోర్నీలో పాల్గొనే వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. తమకు ఉన్న అన్ని ఆప్షన్స్ పరిశీలించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని పాక్ ప్రధాని సూచించారని పీసీబీ ఛైర్మన్ మోహ్?సిన్ నఖ్వీ ట్వీట్ చేశాడు. తమ నిర్ణయాన్ని శుక్రవారం లేదా సోమవారం వెల్లడిస్తామని పేర్కొన్నాడు. భారత్?తో మ్యాచ్ బహిష్కరించినా.. టోర్నీ నుంచి మొత్తం తప్పుకున్నా పీసీబీ తీవ్రంగా నష్టపోతుంది.

# కల్కి 2 ముందుకొచ్చింది.. ఆ రెండిటితో పాటే రెబల్ ప్లానింగ్..?



రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఫ్యాన్స్ ని ఇంప్రెస్ చేయడంలో విఫలమైంది. మారుతి ఈ సినిమా కోసం ఎంత కష్టపడినా కూడా రెబల్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేయలేకపోయాడు. రాజా సాబ్ రిలీజ్ తర్వాత ప్రభాస్ తన పూర్తి ఫోకస్ నెక్స్ట్ సినిమాల మీద పెడుతున్నాడు. ప్రస్తుతం సెట్స్ మీద ప్రభాస్ ఫౌజీ, స్పిరిట్ సినిమాలు ఉన్నాయి. ఫౌజీ ఆల్రెడీ సగానికి పైగా పూర్తైంది. ఐతే ఈ సినిమాతో పాటు సందీప్ వంగ స్పిరిట్ సినిమా కూడా చేస్తున్నాడు ప్రభాస్.ఐతే ఈ రెండిటితో పాటు కల్కి 2 కి కూడా ప్రభాస్ డేట్స్ ఇస్తున్నట్టు తెలుస్తుంది. కల్కి 2898 ఏడి వచ్చి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా పార్ట్ 2 మీద నాగ్ అశ్విన్ ఇప్పటివరకు వర్క్ చేశాడు. ప్రభాస్ డేట్స్ ఇస్తే సెట్స్ మీదకు వెళ్లడమే అన్నట్టు ఉన్నాడు. ఐతే ఫౌజీ మరో 3 నెలల్లో పూర్తి చేసే ప్లానింగ్ లో ఉన్న ప్రభాస్ ఫౌజీతో పాటు స్పిరిట్ చేస్తూ కల్కి 2 కి కూడా డేట్స్ అడ్జెస్ట్ చేస్తున్నాడట. ఫిబ్రవరి లోనే కల్కి 2 షూటింగ్ మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నాడట నాగ్ అశ్విన్.సో కల్కి 2 కూడా 2027 రిలీజ్ రేసులో ఉండే ఛాన్స్ ఉంటుంది. అంతేకాదు ప్రభాస్ సందీప్ వంగ కాంబోలో వస్తున్న స్పిరిట్ ని 2027 మార్చి రిలీజ్ ప్లానింగ్ లో ఉన్నారు. సో ఈ సినిమాలతో ప్రభాస్ మరోసారి తన ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందిచేలా ఉన్నాడు. రాజా సాబ్ కోసం తన ఎఫర్ట్ తాను పెట్టినా రిజల్ట్ ఎక్స్ పెక్ట్ చేసినట్టుగా రాలేదు. అందుకే ప్రభాస్ ఫౌజీ, స్పిరిట్, కల్కి 2 విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారట.ఈ 3 సినిమాలతో పాటు ప్రశాంత్ నీల్ ఫ్రీ అయితే సలార్ 2 ని కూడా లైన్ లో పెట్టాలని చూస్తున్నాడు ప్రభాస్. 2027 లో సలార్ 2 సెట్స్ మీదకు వెళ్లినా 2028 లేదా 2029లో ఆ మూవీ రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. రెబల్ స్టార్ ఫ్యాన్స్ కి ఈ నాలుగు సినిమాలు ఆయన మాస్ స్టామినా ఏంటో చూపిస్తాయని చెప్పొచ్చు.ఫౌజీ, స్పిరిట్ కన్నా కల్కి 2 భారీ బడ్జెట్ తో కొత్త ప్రపంచంలో సినిమా ఉండబోతుంది. అందుకే ఆ సీక్వెల్ మీద రెబల్ ఫ్యాన్స్ ఎక్కువ ఆసక్తిగా ఉన్నారు. అక్కడ ఉంది నాగ్ అశ్విన్ కాబట్టి తప్పకుండా రెబల్ ఫ్యాన్స్ ని సంతృప్తి పరచేలా చేస్తాడని చెప్పడంలో సందేహం లేదు.

# మొత్తం అంతా నువ్వే అంటున్న దివి.. ఏంటి సంగతులు బేబీ!



ఇటీవల కాలంలో కొంతమంది హీరోయిన్స్ ప్రత్యేకించి సోషల్ మీడియాలో గ్లామర్ వలకబోస్తూ.. ఫాలోవర్స్ ను పెంచుకోవడం అటు ఉంచితే.. ఇటు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను క్యాప్షన్ రూపంలో హింట్ ఇస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. నిజానికి తమ అందంతో అభిమానులను ఆకట్టుకోవడం ఒక ఎత్తైతే.. ఆ అభిమానులను సంపాదించుకోవడం మరో ఎత్తు.. ఇక పాపులారిటీ కోసం హీరోయిన్స్ పడే కష్టం అంతా ఇంతా కాదు.. రోజుకొక ఫోటోషూట్ తో నిత్యం అభిమానులను అలరించడానికి కష్టపడిపోతున్నారు అనడంలో సందేహం లేదు.ముఖ్యంగా ఆడియన్స్ లో పాపులారిటీ దక్కించుకొని.. అటు దర్శక నిర్మాతల కంట్లో పడి.. సరైన సక్సెస్ లభిస్తే కెరియర్ను మార్చుకోవాలని చూసే అమ్మాయిలు ఎంతోమంది.. ఇక అలాంటి అందగత్తెలలో దివి కూడా ఒకరు. తన అందంతో అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ.. ఎలాంటి పాత్రలోనైనా సరే జీవించగలను అని నిరూపిస్తున్న ఈ లేడి తాజాగా షేర్ చేసిన ఫోటోలు అభిమానులలో సరికొత్త అనుమానాలు కలిగిస్తున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా మెరూన్ రెడ్ కలర్ టాప్ డెనిమ్ జీన్స్ ధరించిన ఈమె నడుము అందాలను హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది.కొన్ని ఫోటోలలో ముసి ముసి నవ్వులు నవ్వుతూ ఫోటోలు షేర్ చేసిన ఈమె.. మరికొన్నింటిలో ఒళ్ళు విరుస్తూ వయ్యారంగా ఉన్న ఫోటోలు పంచుకుంది. ఇందులో కాటుక కళ్ళతో కుర్రకారును మాయ చేస్తూ అభిమానుల గుండెల్లో గుణపాలు దింపుతోంది ఈ సొట్ట బుగ్గల సుందరి. ఒక రకంగా చెప్పాలి అంటే దివి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. అంతేకాదు మల్లి నీతో పాటు పెరిగి.. నీతో గడిపిన క్షణాలను మధురంగా మార్చుకోవాలని చూస్తున్నాను.. దీనికి నువ్వు ఒప్పుకుంటావా సఖి అంటూ ఒక అభిమాని ఏకంగా కామెంట్ పెట్టేశారు. ఇంకొకరేమో పాలరాతి శిల్పం అని , క్యూట్ అంటూ ఇలా రకరకాలుగా తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో పంచుకుంటున్నారు. ప్రస్తుతం దివి షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి.ఇక్కడ ఆశ్చర్యం ఏమిటంటే.. దివి తన గ్లామర్ ఫోటోలను పంచుకోవడమే కాకుండా ఈ ఫోటోలకు క్యాప్షన్ గా "మొత్తం అంతా నువ్వే మరి" అంటూ ఒక లవ్ ఎమోజిని షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంపతీసి లవ్లో పడిపోయావా అంటూ కామెంట్ చేస్తుంటే.. మరికొంతమంది ఏమో ఎవరితోనైనా డేటింగ్ లో ఉందేమో అందుకే ఇలాంటి క్యాప్షన్ జోడించింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇంకొంతమంది ఏంటి బేబీ సంగతులు.. ఇలాంటి క్యాప్షన్ ఇచ్చావు అంటూ అడుగుతున్నారు. ఏది ఏమైనా దివి పెట్టిన ఈ ఒక్క పోస్టు ఇప్పుడు ఈమెను వార్తల్లో నిలిచేలా చేసింది అనడంలో సందేహం లేదు.

# యూత్ పల్స్ పట్టుకునేలా గాబరా గాబరా సాంగ్

ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల హవా గట్టిగానే నడుస్తోంది. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. ఈ క్రమంలోనే యూవీ క్రియేషన్స్ సమర్పణలో వస్తున్న కపుల్ ఫ్రెండ్లీ సినిమా ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్?పై అజయ్ కుమార్ రాజు.పి నిర్మించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్?గా రిలీజ్ కాబోతోంది.ఈ మూవీలోని సెకండ్ సింగిల్ గాబరా గాబరా సాంగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తోంది. ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేసిన ఈ పాటను స్టార్ సింగర్ సంతోష్ నారాయణన్ తనదైన స్టైల్లో పాడారు. సాంగ్ వింటుంటే చాలా ఫ్రెష్?గా, నేటి జనరేషన్ లైఫ్?స్టైల్?కు అద్దం పట్టేలా అనిపిస్తోంది. లైఫ్ మొత్తం గందరగోళంగా ఉన్నప్పుడు ఒక కుర్రాడి ఫీలింగ్స్ ఎలా ఉంటాయనేది ఈ సాంగ్?లో క్లియర్ గా కనిపిస్తోంది.ఇక రాకేందు మౌళి అందించిన సాహిత్యం చాలా వెరైటీగా ఉంది. మనం రోజువారీ లైఫ్ లో ఫేస్ చేసే చిన్న చిన్న ఇబ్బందులు, కన్ఫ్యూజన్స్ ని సరదాగా లిరిక్స్ లో పొందుపరిచారు. బంతి భోజనంలో బంతిని వడ్డిస్తారా అంటూ సాగే లైన్స్ భలే ఫన్నీగా ఉన్నాయి. సంతోష్ నారాయణన్ వాయిస్ లో ఉండే ఆ కిక్ పాటని పదే పదే వినేలా చేస్తోంది. మ్యూజిక్ కూడా రొటీన్ కి భిన్నంగా చాలా కొత్తగా అనిపిస్తుంది.వీడియోలో హీరో సంతోష్ శోభన్ పెర్ఫార్మెన్స్ చాలా నేచురల్ గా ఉంది. ఆఫీస్ టెన్షన్లు, సిటీలో ట్రాఫిక్ కష్టాలు, ప్రయాణాల్లో పడే అవస్థలు ప్రతి ఒక్కరికీ రిలేట్ అయ్యేలా ఉన్నాయి. హీరోయిన్ మానస వారణాసి కూడా ఈ సాంగ్ లో చాలా సింపుల్ గా, పద్ధతిగా కనిపిస్తూ ఆకట్టుకుంది. వీరిద్దరి మధ్య ఉండే ఆ చిన్నపాటి ఎమోషన్ కూడా ఈ సాంగ్ లో బాగా ఎలివేట్ అయ్యింది.హీరో సంతోష్ శోభన్ విషయానికి వస్తే, తన కెరీర్ లో ఒక సాలిడ్ సక్సెస్ కోసం చాలా కాలంగా వెయిట్ చేస్తున్నారు. ఎంచుకునే కథలు వైవిధ్యంగా ఉన్నా, బాక్సాఫీస్ దగ్గర సరైన హిట్ పడితే తన రేంజ్ మారుతుంది. కపుల్ ఫ్రెండ్లీ సినిమాతో ఆ వెలితి తీరుతుందని తన ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ గాబరా గాబరా సాంగ్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయినట్టే కనిపిస్తోంది. ఒక ఆర్టిస్ట్ గా సంతోష్ శోభన్ తన బెస్ట్ ఇస్తూనే ఉన్నారు. కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందన్నట్టుగా, ఈ సినిమాతో కోరుకున్న విజయం దక్కుతుందని ధీమాగా ఉన్నది. ఫిబ్రవరి 14న థియేటర్లలో ఈ కపుల్ ఫ్రెండ్లీ స్టోరీ ఎలా ఉంటుందో చూడాలి.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM